17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం | 12 డిసెంబరు 2023 | పేజీలు 10

### అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి
## నాణ్యమైన పరిష్కారం చూపించాలి
### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ గాయత్రి దేవి, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 335 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను సత్వరమే నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు.

మిగతా 2లో

### వైఎస్సార్ లా నేస్తం పథకం
## ప్రారంభం
### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 2023-24 సంవత్సరానికి రెండో విడతగా వైఎస్సార్ లా నేస్తం పథకం కింద ఆర్థిక సహాయాన్ని అర్హులైన జూనియర్ న్యాయవాదుల ఖాతాలకు బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రమీల, ఆర్టీసీ జోనల్ చైర్మన్ మంజుల, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, డిఎల్డిఓ ఓబులమ్మ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, జూనియర్ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో 2023-24 సంవత్సరానికి రెండో విడతగా వైఎస్సార్ లా నేస్తం పథకం కింద 95 మంది లబ్ధిదారులకు రూ.26.80 లక్షలు లబ్ధి : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023-24 సంవత్సరానికి రెండో విడతగా వైఎస్సార్ లా నేస్తం పథకం కింద 95 మంది లబ్ధిదారులకు రూ.26.80 లక్షలు లబ్ధి కలగడం జరిగిందన్నారు. యువ న్యాయవాదులకు తొలి మూడు సంవత్సరాలు అండగా ఉంటూ, వారికి ఊతమిస్తూ వైఎస్సార్ లా నేస్తం పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో 95 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు 5,000 రూపాయల స్టైఫండ్ చొప్పున జూలై, డిసెంబర్ -2023 (6నెలలు) కు సంబంధించి ఒక్కొక్కరికి 30 వేల రూపాయలు చొప్పున



రూ.26.80 లక్షల లబ్ధిని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని జూనియర్ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ లా నేస్తం పథకం కింద రాష్ట్రంలో కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన జూనియర్ న్యాయవాదులకు వారి వృత్తిలో నిలదొక్కుకునేలా మూడేళ్ళ పాటు ప్రోత్సాహకంగా ప్రతి నెలా రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.60 వేలు, మూడేళ్లకు రూ.1.80 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. ప్రతి 6 నెలలకు ఒకసారి రూ.30 వేలును లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లా విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నదన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు రూ.26.80 లక్షల మెగా చెక్ ను జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

### బాధితులకు సెల్ ఫోన్లు ముట్టజెప్పడంలో
### రాష్ట్రంలోనే తొలి స్థానంలో
## నిలిచిన అనంత పోలీస్
### జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :**
జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఉదయం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికవరీ చేసి బాధితులకు అందజేయ డంలో 8 వేల మొబైల్ ఫోన్లు మైలు రాయి దాటింపు చేశామన్నారు. జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీపడని జిల్లా పోలీసులు

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ రూ. 71 లక్షల విలువ చేసే 385 సెల్ ఫోన్లు అందజేశారు. ఇప్పటి వరకు అందజేసిన మొబైల్ ఫోన్లు 8010... వీటన్నింటి విలువ సుమారు రూ. 13.13 కోట్లు ఉందన్నారు. సోమవారం అందజేసిన మొబైల్ ఫోన్లు ఆంధ్రప్రదేశ్‌లోని 9 జిల్లాలతో పాటు కర్నాటక, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లినా వదలకుండా రికవరీ చేయించిన జిల్లా ఎస్పీ తెలిపారు. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచన చేశారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనండి అని అన్నారు. ఆసుపత్రుల్లో మా కుటుంబ సభ్యులకు సీరియస్ గా ఉందని... డబ్బు అవసరమై ఈ మొబైల్‌ను అమ్ముతున్నామని నమ్మబలుకుతూ తస్కరించిన మొబైల్ ఫోన్లను అమ్మే వీలుందన్నారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు... అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించి

మిగతా 2లో



### అర్ధనారీశ్వరుడుగా
## భోగేశ్వరుడు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి భోగేశ్వర స్వామి దేవాలయంలో మూలవిరాట్‌ను అర్ధనారీశ్వరుడు గా అలంకరించారు. స్వామిని దర్శించుకునేందుకు వందలాది మందిని భక్తులు, స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ అధికారి క్రిష్టప్ప, ప్రధాని అర్చకుడు రామేశ్వర స్వామి మాట్లాడుతూ కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పక్క రాష్ట్రాల నుంచి కూడా స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పల్లకి సేవ చేసి వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తామన్నారు. ఏది ఏమైనా కార్తీక మాసం చివరి సోమవారం రోజు స్వామివారిని దర్శించుకుంటే వారి కుటుంబాలు ఎల్లప్పుడు సంతోషంగా ఉంటే ఎందుకంటే ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ కైలాసవాసా అంటే కరుణించే కరుణామయుడు బోలా శంకరుడు అడిగిన వారికి వరాలిచ్చే దేవుడుగా పేరుగాంచారు గనుక ఈ దేవాలయం ఎల్లప్పుడూ భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భజన బృందం వారు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### ఆరోగ్య రంగం- ప్రత్యామ్నాయ విధానాలను మెరుగుపర్చండి : సిపిఎం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగంగా ఆరోగ్య రంగం- ప్రత్యామ్నాయ విధానాలపై సిపిఎం సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప, ఎం బాలరంగయ్య, ఎస్. ముస్కిన్ పాల్గొన్నారు

## జాతీయ సేవ పురస్కారం అవార్డు అందుకున్న - కొంటెగంటి నబి రసూల్



తాడపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణానికి చెందిన కోటేగంటి నబి రసూల్ గౌరవ అధ్యక్షులు నూర్ భాషా (దూదేకుల) సేవా సంఘం నందు ఐదు సంవత్సరాలుగా చేస్తున్న అనేక సేవల్ని గుర్తించి ఆదివారం విశాఖ జిల్లాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత కీర్తిశేషులు డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి జాతీయ సేవాపురస్కారం అందుకున్నారు. ముఖ్య అతిథి గా వరల్డ్ రికార్డ్స్ హెూల్డర్,ఆంధ్ర సోనూ సూద్,ఉభయ రాష్ట్రాల యం.బి.సి.గౌరవ అధ్యక్షులు కమిటీ చైర్మన్ మరికొంత మంది ప్రముఖులు పాల్గొని అవార్డు వారి చేతుల మీదుగా అందచేశారు.కోటేగంటి నబి రసూల్ మాట్లాడుతూ.. ఉమ్మడిఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత కీర్తిశేషులు డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి జాతీయ సేవాపురస్కారం, నా తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మాకు ఇంతటి మహత్తర గుర్తింపు కల్పించిన 1999 నుంచి ఇప్పటివరకు సహకారం అందించిన రాజకీయనాయకులకు,పెద్దలకు, కుల సంఘ పెద్దలకు, నా కుటుంబ సభ్యులకు, నాతోటి మిత్రులకు, ఏ కష్టం వచ్చినా, ఏ నష్టం వచ్చినా, నేనున్నా కదా, మంచి చేసే దాంట్లో, ఎందాకైనా నీకు తోడుగా నీకు నీడగా ఉంటా అనే వ్యక్తి మా బాణా నాగేశ్వర్ రెడ్డి కి జన్మతః రుణ పడి ఉంటాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో,మాజీ కార్పొరేటర్ సాంబశివరావు,జాతీయ అధ్యక్షులు చింతాడ.సూర్యం ఇంకా అనేక మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



**గార్లదిన్నె మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని శివాలయం నుండి ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవంనిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారుల పాటలతో ప్రాంగణమంతా మారు మోగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గేట్ కృష్ణారెడ్డి, శివ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**యాడికి, మేజర్ న్యూస్** : యాడికి మండల కేంద్రానికి చెందిన 1995–1996బ్యాచ్‌లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం రిటైర్డు ఉపాధ్యాయుడు ఖాజావలి జ్ఞాపకార్థం తాడిపత్రి రమణ మహర్షి అనాథ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జోగి రెడ్డి కుమార, కంబగిరి రాముడు, చిన్నమయ్య, సుధాకర్, బాయ్స్ శ్రీనివాసులు, ఏ రంగస్వామి, గంగారాం, వేములపాడు, కులాయిరెడ్డితో పాటు మిత్రులు పాల్గొని ఖాజావలి చిత్రపటానికి నివాళులర్పించారు. గత రెండేళ్ల క్రితం గెట్ టు గెదర్ కార్యక్రమంలో పోగేసిన డబ్బుల్లో మిగిలిన డబ్బులతో తాడిపత్రి రమణ మహర్షి ఆశ్రమంలో ఉన్న అనాథ విద్యార్థులకు బియ్యం బ్యాళ్లతోపాటు తదితర నిత్యావసర వస్తువులను వారికి అందజేసి మన్ననలు పొందారు.

## బాధితులకు సెల్ ఫోన్లు ముట్టజెప్పడంలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచిన అనంత పోలీస్

మొదటి పేజీ తరువాయి



దూరంగా ఉండాలి అని తెలిపారు. మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేసిన జిల్లా పోలీస్ ... చాట్ బాట్ సేవల ద్వారా బాధితులకు న్యాయం చేస్తున్న అనంత పోలీసులు తెలిపారు. ఫోన్ చోరీకి గురైనా మిస్ అయినా చాట్ బాట్ లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సి ఈ ఐ ఆర్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. సిఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవచ్చో చాట్ బాట్ లో సూచనలు కూడా చేశాం. వెంటనే సిమ్, ఐఎంఈఐ నంబర్లను బ్లాక్ చేస్తారు. దీనివల్ల సదరు మొబైల్ నంబర్ , మొబైల్ ఫోన్ లో ఉన్న విలువైన సమాచారం దుర్వినియోగం కాకుండా ఉండే వీలుంటుంది అని తెలిపారు. జిల్లా పోలీస్ సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్ మరియు సిబ్బందిని అభినందించడమే కాకుండా సెల్ ఫోన్ల రికవరీలో మంచి కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు జిల్లా ఎస్పీ అందజేశారు. బిల్లు లేకుండా సెల్ ఫోన్ అమ్ముతామంటు నమ్మబలికే వ్యక్తులు మరియు సెల్ ఫోన్ దుకాణాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరించే వారిపై సమీపంలోని పోలీసు స్టేషన్ కు లేదా జిల్లా ఎస్పీ మొబైల్ ఫోన్ 9440796800 కు సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి చేశారు.

## బాల్య వివాహాలను అరికడదాం...
# ఆడబిడ్డలను కాపాడుకుందాం



**శెట్టూరు, మేజర్ న్యూస్** : కంబదూరు మండలం కదిరిదేవరపల్లి గ్రామంలో ఆర్‌డిటి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ అందరి భాద్యత అనే కార్యక్రమం ఆర్‌డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుతం సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి (బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి అధికారిని వనజ అక్కమ్మ మరియు హెల్త్ సూపర్వైజర్ శ్రీమతి హేమలత విచ్చేశారు. అనంతరం కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి అధికారిని వనజ అక్కమ్మ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు,బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉందని తెలియజేశారు. చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లలు మానసికంగా, శారీరకంగా తీవ్రమైన ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని అని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడుతాయి అని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేసారు. ఆర్‌డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తుందని అందులో ముఖ్యంగా బాల్యవివాహాల నిర్మూలనకు ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠశాల, కళాశాలల్లో తరచుగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ అవగాహన సదస్సుల్లో బాల్య వివాహాల వలన ఎదురైయ్యే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమైయ్యే విదంగా అవగాహన కల్పిస్తున్నామని కాబట్టి అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుతూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కోసం మధ్యలో ఎదురైయ్యే చిన్న చిన్న ఆనందాలను త్యాగం చేసినపుడే గొప్పవారు అవుతారని తెలుపుతూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కలిసి పని చేసి బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ, ఆర్‌డిటి సిబ్బంది పుల్లమ్మ, నారాయణమ్మ, అంగనవాడి కార్యకర్తలు, ఏఎన్ఎం శ్రీలత, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఎలక్ట్రికల్ కోర్సులో
# నైపుణ్య శిక్షణ.. ఉపాధి

**అనంతపురము వైద్యం, మేజర్ న్యూస్** : ఏ ఎఫ్ టెక్నాలజీ సెంటర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఎలక్ట్రికల్ (హౌస్ వైరింగ్, మోటారు రివైండింగ్)లి కోర్సు నందు లినైపుణ్యా శిక్షణ మరియు ఉపాధిలి అవకాశము కల్పిస్తున్నట్లు ఏఎఫ్ఎక్కాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. ఎలక్ట్రికల్ (హౌస్ వైరింగ్, మోటారు రివైండింగ్) కోర్సు నందు అధిక నాణ్యత గల సాంకేతికత మరియు సౌకర్యాలతో హౌస్ వైరింగ్, ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్, ఎలక్ట్రికల్ పరికరాల రిపేర్లు, ఫాన్ల రిపేరీ, మోటార్ రివైండింగ్ వర్కుల నందు శిక్షణ ఇవ్వబడుతుంది అని అన్నారు. ఎలక్ట్రికల్ (హౌస్ వైరింగ్ %ఒ% మోటారు రివైండింగ్) శిక్షణతో పాటు ప్రతి విద్యార్థికి కస్టమర్లతో వ్యవహరించడం, ఇంగ్లీష్ నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం యందు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థులకు అనంతపురం నగర శివారులోని ఉప్పర్లపల్లి రోడ్డు లో ఉన్న ఎకాలజీ సెంటర్లు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. కోర్సు వ్యవధిలి – 45 రోజులు. వయస్సు – 18 – 35 సంవత్సరాలు. విద్యార్హత – 5వ తరగతి పాస్ / ఫెయిల్ నుండి 10 వ తరగతి పాస్ / ఫెయిల్ , ఐటిఐ పాస్ / ఫెయిల్, ఇంటర్మీడియట్ పాస్ / ఫెయిల్.

ప్రతి విద్యార్థికి శిక్షణాకాలం నందు మధ్యాహ్న భోజనం ఉచితము.లి ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆద్వర్యంలో శిక్షణ పూర్తయిన తదనంతరం ప్రతి విద్యార్థికి లిఉచితముగా టూల్ కిట్ మరియు సర్టిఫికేట్‌లి ఇవ్వబడుతుంది . శిక్షణానంతరం ప్రతి విద్యార్థికి 100% వివిధ సంస్థల యందు లిఉద్యోగ / ఉపాధి అవకాశములులి కల్పించబడును. మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు : 85000 74757, 77807 52418 కావున నిరుద్యోగ యువకులు ఈ శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకొని ఉపాధి అవకాశములు పొందవలసినదిగా కోరడమైనది. ఈనెల 14వ తేదీ బ్యాచ్ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

## మొబైల్ రికవరీ పోలీసులకు ఘనసత్కారం




**కుందుర్పి, మేజర్ న్యూస్** : అనంతపురం జిల్లాలో మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రథమ సాధించిన పలువురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అంబురాజ్ సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల మొబెల్ రికవరీ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారి కుందుర్పి అనిల్ కుమార్‌ను పోలీస్ స్టేషన్ సిబ్బంది, మండల ప్రజలు అభినందించారు.

## ప్రభుత్వ పథకాల పంపిణీలో నిర్లక్ష్యం చేయొద్దు - ఏఎంపీడీఓ లక్ష్మీనరసింహ

**కుందుర్పి, మేజర్ న్యూస్** : పేద ప్రజల అవసరాలను దృష్టిలో రాష్ట్రంలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ ఫలాల పంపిణీలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీడీవో లక్ష్మీనరసింహ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పలు శాఖల అధికారులకు పంచాయతీ సిబ్బందికి సచివాలయం విద్యార్థులతో ప్రభుత్వ పథకాల పంపిణీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంక్షేమ ఫలాలు పంపిణీలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని, నిర్లక్ష్యం చేసే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దీపిక, ఏపీవో ఓబిరెడ్డి, ఏఈ హౌసింగ్ మారుతి, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్బాషా, ఫక్రుద్దీన్, రామాంజనేయులు, హరీష్ రాజేష్, నందిని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపించాలి

మొదటి పేజీ తరువాయి



అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు అత్యంత నాణ్యతగా పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. అర్జీల పరిష్కారంపై నిత్యం మానిటర్ చేయాలన్నారు. పెండింగ్ ఉన్న అర్జీలను గడువులోపు పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా, రీఓపెన్ కాకుండా అర్జీలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల దేవాలయం నిర్మాణం కోసం రూ.లక్ష విరాళంగా అందజేసిన ఆలూరు సాంబశివరెడ్డి



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** యల్లనూరు మండలం బొప్పేపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల దేవాలయం పునర్నిర్మాణం కోసం రూ. లక్ష విరాళంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి అందజేశారు. గడపగడప లో ఇచ్చిన మాట ప్రకారం దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మరియు ఆలూరు సాంబ శివారెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు

### మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్స్ సమస్యల సాధనకు సూసైడ్ పరిష్కారం కాదని సమస్యలు పరిష్కరించకుంటే రాబోవు ఎన్నికల్లో బుద్ధి చెబుదా మని మాజి ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. అనంతపురం జిల్లా ఉపాధ్యాయుడు బి. మల్లేశ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎన్నికల ముందు సిపియస్ రద్దు చేసి ఓ పి ఎస్ ఇస్తామని, మెరుగైన పి ఆర్ సి, సకాలంలో డిఏలు లు చెల్లిస్తామని, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కు న్యాయం చేస్తామని, బకాయిలు ఉండవని ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉంటుందని లాంటి ఎన్నో హామీలు ఇచ్చారని అన్నారు.. ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాక పోగా సకాలంలో జీతాలు, పెన్షన్లు చెల్లించాలని రోడ్ల మీదకు వచ్చే స్థితిని, సూసైడ్ చేసుకోవాలన్న పరిస్థితిని ప్రభుత్వ మే కల్పించిందని ఆరోపించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

## ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలి

### - ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులపై అనునిత్యం జరుగుతున్న వేధింపులు ఆపాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సకాలంలో వేతనాలు అందకపోవడం, సిపిఎస్ రద్దు చేయలేదనే కారణంగా అనంతపురం జిల్లాకు చెందిన ఒక ఉపాధ్యాయుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధాకరమన్నారు . ఇలాంటి పరిస్థితులు రావడానికి ప్రభుత్వ వైఖరే కారణమన్నారు. ఇప్పటివరకు రైతుల ఆత్మహత్యలు, చేనేతల ఆత్మహత్యలు మాత్రమే ప్రజలు చూశారని ఇకనుండి ఉపాధ్యాయుల ఆత్మహత్యలు కూడా చూసే పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయులు వేతనాల కోసం ప్రతి నెలా పడి కాపులు కాస్తున్నారని, రుణాలు తీసుకున్న వారు వాయిదాలు చెల్లించడానికి తీవ్ర అగచాట్లు పడుతున్నారని చెప్పారు. వారికి రావాల్సిన బకాయిలు ఇవ్వకపోవడం, సరైన ఫిట్మెంట్ అందించలేకపోవడం, సిపిఎస్ రద్దు చేయకపోవడం వంటి కారణాలతోపాటు, ప్రవీణ్ ప్రకాష్ లాంటి అధికారిని కేవలం ఉపాధ్యాయులను వేధించడం కోసం నియమించడం వంటి కారణాల చేత వారు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కన్నులు తెరవాలని ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించి పరిష్కరించి, వారిపై జరుగుతున్న వేధింపులను ఆపాలని చెప్పారు. లేకపోతే తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు అక్కడి కెసిఆర్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పిన విధంగా ఇక్కడ కూడా జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## 19న జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 19న జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య, ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వి నాగరాజు, జిల్లా సైన్స్ అధికారి యు బాలమురళీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8, 9 ,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు తయారుచేసిన సైన్స్, గణిత సబ్జెక్టులకు చెందిన ప్రాజెక్టు ప్రదర్శించబడతాయని వారు తెలిపారు. కావున జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కస్తూరిబా, మోడల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సైన్స్, గణిత ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు మార్గదర్శం కల్పించి, ప్రతి పాఠశాల నుండి మూడు ప్రాజెక్టులను మేల్కో సంబంధిత వీడియోలను డాక్యుమెంట్లు ద్వారా అప్లోడ్ చేయాలని,వీటిని సంబంధిత ఉప విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలని వారు తెలిపారు.

## ఎర్రగుంట గ్రామానికి చెందిన వ్యక్తి కనబడుట లేదు



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన జె తిమ్మారెడ్డి అనే వ్యక్తి ఐదు రోజులుగా కనబడటం లేదని బంధువులు సోమవారం కనేకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా... ఎర్రగుంట గ్రామానికి చెందిన జె తిమ్మారెడ్డి వ్యక్తిగత పనికి వెళ్లొస్తానని చెప్పి ఇంటి నుంచి ఐదు రోజులుగా క్రితం వెళ్లాడని, అప్పటి నుండి ఇంటికి రాలేదని తెలిపారు. ఎవరికైన కనబడితే 996354517, 9948888921 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

### ద్విచక్ర వాహనాలు దొంగిలించే

# ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

### 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో ద్విచక్ర వాహనాలు దొంగలించే ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అనంతపురం సి.సి.ఎస్, ఒన్ టౌన్ మరియు ఉరవకొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. వీరి నుండి 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుల అరెస్టు వివరాలు** :1. గువ్వల పుల్లారెడ్డి, వయస్సు 35 సం.లు, బూబుసానిపల్లి గ్రామం, మైలవరం మండలం, కడప జిల్లా. 2. గుంప వెంకట రమణా రెడ్డి వయస్సు 34 సం.లు, పాపిరెడ్డిపల్లి గ్రామం, బ్రహ్మం గారి మటం మండలం, కడప జిల్లా.

నేపథ్యం : ప్రస్తుతం అరెస్టయిన వీరిద్దరూ మంచి స్నేహితులు. వీరికి చెడు అలవాట్లు ఉన్నాయి. ఇందుకు అవసరమైన డబ్బు కోసం ద్విచక్ర వాహనాలు దొంగలించడం మొదలు పెట్టారు. రద్దీ ప్రాంతాలలో పార్క్ చేసిన వాహనాలను ఎత్తుకెళ్లి తక్కువ ధరకు విక్రయించి ఆ సొమ్ముతో వీరి చెడు అలవాట్లు తీర్చుకుంటున్నారు. ఇలా...ఉరవకొండ, తాడిపత్రి అర్బన్, బళ్లారి, కర్నూలు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను చోరీలు చేశారు. వీరిపై గతంలో కడప జిల్లా యర్రగుంట్ల, అనంతపురం నాల్గవ పట్టణం, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులలో పాత కేసులు ఉన్నాయి. జిల్లా ఎస్పీ కే కే ఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు సి.ఐ లు జి.టి నాయుడు, రెడ్డెప్పల ఆధ్వర్యంలో సిసిఎస్ ఎస్సై నాగరాజు, సిబ్బంది తిరుమలేశ్, ప్రవీణ్, శ్రీనివాసులు, రంజిత్ మరియు ఉరవకొండ పోలీసులు బృందంగా ఏర్పడి వీరిని అరెస్టు చేశారు.

### ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను

# జయప్రదం చేయండి



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు కర్నూలు లో డిసెంబర్ 15 16 17 తేదిలలో జరిగే జయప్రదం చేయాలని గార్లదిన్న తాసిల్దార్ కార్యాలయం నందు గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది. ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు డిసెంబర్ 15 16 17 తేదీలలో కర్నూలు నగరంలో జరుగుతున్నాయి ఈ సందర్భంగా 15వ తేదీన రైతుల మహా ప్రదర్శన బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ బహిరంగ సభకు ఎఐకెఎస్ జాతీయ అధ్యక్షులు అశోక్ దావలె ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ కర్నూలు మాజీ ఎమ్మెల్యే గఫూర్ జాతీయ ఉపాధ్యక్షులు టి సాగర్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి కృష్ణయ్య కే ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నారు కావున ఈ బహిరంగ సభకు రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు జిల్లా కమిటి సభ్యులు చెన్నారెడ్డి మాట్లాడుతూ దేశంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు పంటలకు మద్దతు ధరలు చట్టం సమగ్ర పంటల భీమా సాగునీటి ప్రాజెక్టులు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యుత్తు సంస్కరణలు ద్వారా రైతాంగం పై వేసే భారాలపై అఖిల భారత సమావేశాల్లో చర్చలు చేయబోతున్నారు ప్రధానంగా గత తొమ్మిది సంవత్సరాల బిజెపి పాలన పాలనలో రైతుల అప్పుల పాలు అవుతున్నారని సగటున ప్రతి రైతు కుటుంబానికి రూ 2.54 లక్షల రుణభారం రైతు కుటుంబాలను వెంటాడుతుందన్నారు రైతులకు సంబంధించిన అన్ని రకాల రుణాలు మాఫీ చేసి తద్వారా రైతుకు ధైర్యంగా మేము ఉన్నాము అని వ్యవసాయం చేయొచ్చని ఎలాంటి ఇబ్బంది ఉండదు అనే ధైర్యాన్ని ఇచ్చేలాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా రాయలసీమలో ఖరీఫ్ రబీ సీజన్ లో తీవ్రమైన కరువు నెలకొన్నది రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేయాలని రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని ఈ సమావేశాల్లో తీర్మానాలు చేయబోతున్నారు కావున జాతీయ సమావేశాల సందర్భంగా 15న జరిగే బహిరంగ సభకు జిల్లాలో ఉన్న రైతులు రైతు శ్రేయోభిలాషులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు సంగప్ప ఓబిలేసు గాండ్ల శివారెడ్డి సుధాకర్ క్రిష్టప్ప లక్ష్మినారాయణ సురేష్ నాగన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి జూడో పోటీలలో సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని మూడో రోడ్‌లో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో పోటీలలో 2,3,4 స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు సి. కరుణాకర్ బాబు, ఎంపీ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి లావణ్య రామ్, పిఈటి పొన్నూరుస్వామి అభినందించారు. వారు మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ చక్కటి ఆటతీరును ప్రదర్శించి పోటీల్లో విచేతలుగా నెలిచారు. కె. వరుణ్, ఎన్.కె కాశిత్ రెండవ స్థానాన్ని, ఎంఎక్స్, కె. శివకుమార్, జి. శ్రీకాంత్, బి పదర్శర్ కస్థానాన్ని, బి. మణి చరణ్, ఎం. మనోజ్ కుమార్ 4వ స్థానాలను కైవసం చేసుకున్నారు. గెలుపొందిన విద్యార్థులను తమ తోటి విద్యార్థులు మరియు అధ్యాపక బృందం అభినందించారు. చదువు పట్లే కాకుండా క్రీడలపట్ల కూడా తమ పిల్లలను స్టేట్మట్కు ఉపాధ్యాయ బృందమే దగ్గరుండి తీసుకువెళ్తున్నందుకు తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

### ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో మృతి చెందిన అనంతపురం ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ డి.శ్రీరాంనాయక్ ( 2351) మృతదేహానికి సోమవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. సోమందేపల్లి మండలం నాగనాయనిచెరువు తాండా గ్రామానికి చెందిన ఇతను1996 సంవత్సరంలో జిల్లా ఏ.ఆర్ పోలీసు విభాగంలో కానిస్టేబుల్ గా చేరారు. అనారోగ్యానికి గురైన ఇతనిని హైదరాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడే చికిత్స పొందుతూ నిన్న చనిపోయాడు. ఈయనకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య జుబేద చనిపోయారు. ఈమెకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. రెండవ భార్య కవిత... ఈమెకు ఒక కూతురు ఉన్నారు. ఈ ముగ్గురు చదువుతున్నారు. స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్ , శ్రీనివాసులనాయుడు, మృతుని బంధువులు, బ్యాచిమేట్స్, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ద్వారా పరిష్కారం చూపిన జిల్లా ఎస్పీకి అభినందనలు తెలియజేసిన మాజీ ఉద్యోగులు



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన స్పందన కార్యక్రమం ద్వారా పరిష్కారం చూపిన జిల్లా ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్ ని మాజీ ఉద్యోగులు అభినందించారు. మాజీ రిటైర్డ్ ఆర్టీవో హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మాజీ ఉద్యోగులు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఉన్న ఎస్పీ గారికి పుష్పగుచ్చం అందజేశారు. చాలా రోజులుగా 73 మంది ఇబ్బంది పడుతున్న సమస్యను అనతి కాలంలోనే పరిష్కారం చూపడం గొప్ప విషయమని... స్పందన కార్యక్రమం మాలాంటి బాధితులకు అండగా నిలిచి న్యాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పరిపాలన



**రాయదుర్గం టౌన్ న్యూస్** : రాయదుర్గం పట్టణం 30వార్డుకు సంబంధించిన 17వ సచివాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప గారి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే) అను కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్ పర్సన్ , స్థానిక మునిసిపల్ వార్డు కౌన్సిలర్ గోరంట్ల ఉష తో కలసి ముందుగా సచివాలయ పరిధిలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారుల వివరాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో రకాల పథకాలను అందిస్తూ ప్రజల సంక్షేమ కొరకు పాటుపడుతున్నారని ప్రజల ఇంటి వద్దకే పాలన అంటూ వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చారని, ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా జగన్ ఆరోగ్య సురక్ష, నాడు నేడు కింద పాఠశాల మార్పు, ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలను చేస్తున్న మన జగనన్నను గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి , మునిసిపల్ కమీషనర్ వి దివాకర్ రెడ్డి , మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప , హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు , వార్డు ఇన్చార్జ్లు, సచివాలయ కన్వీనర్లు, తదితర వైసీపీ నాయకులు, పార్టీ శ్రేణులు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం చైర్ పర్సన్ , వార్డు కౌన్సిలర్లు, వైసీపీ పార్టీ సభ్యులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.

### ఉపాధ్యాయుడి ఆత్మహత్యకు

## అప్పులే కారణం

### వివరాలను వెల్లడించిన ఉరవకొండ సీఐ తిమ్మయ్య



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్** : ఉపాధ్యాయుడు మల్లేష్ ఆత్మహత్యాయత్నానికి ప్రధాన కారణం అప్పులే అని ఉరవకొండ అర్బన్ సీఐ తిమ్మయ్య తెలియజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్లో సోమవారం సాయంత్రం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుటుంబ ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో అతను తొలుత ఎస్బిఐ బ్యాంకులో, అనంతరం హెచ్డిఎఫ్సి ఇతర వాణిజ్య బ్యాంకులతో పాటు లోన్ యాప్ ద్వారా పెద్ద సంఖ్యలో అప్పులను స్వీకరించాడని తెలిపారు. ఆదివారం రాత్రి సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అనంతరం జరిగిన అంశానికి సంబంధించి ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులు అతని భార్యతో విచారణ చేయడం జరిగిందన్నారు. విచారణలో ప్రధానంగా అప్పుల బాధ తాళలేకనే అతను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ సంఘటనకు సంబంధించి వివిధ సామాజిక మాధ్యమాలు ఇతర అంశాలకు సంబంధించి అవి పూర్తి అవాస్తవాలని ఆయన అన్నారు. ఈ కేసుకు సంబంధించి సమగ్ర విచారణను నిర్వహిస్తామని అనంతరం మీడియాకు పూర్తి వివరాలను వెల్లడించడం జరుగుతుందని తెలియజేశారు.

### సైబర్ నేరాలపై టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు

## నేరం జరిగిన గంటలోపు ఫిర్యాదు చేయండి

### జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

### జిల్లా పోలీసు కార్యాలయం స్పందనకు 128 పిటీషన్లు



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్** : సైబర్ నేరాలపై టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు నేరం జరిగిన గంటలోపు ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల అకౌంట్లలోకి వెళ్లిన డబ్బును తిరిగి రికవరీ అయ్యేలా చూడొచ్చని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ విజ్ఞప్తి చేశారు. 1930 సేవలు సకాలంలో వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈరోజు 385 సెల్ ఫోన్లు అందజేత కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడారు. సైబర్ నేరాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్లే స్టోర్ లో యాప్ లను డౌన్లోడ్ చేసుకునే సమయంలో ఆ యాప్ కు సంబంధించిన పర్మిషన్స్ అన్నింటినీ గుడ్డిగా ఎనేబుల్ చేసుకోకుండా అవసరమైన వాటికి మాత్రమే పర్మిషన్స్ ఇవ్వాలని సూచించారు. ఒకవేళ సైబర్ నేరం జరిగిన గంట లోపు 1930 కు తెలియజేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉండటంతో పాటు ఇన్వెస్టిగేషన్ కు సులువుగా ఉంటుందన్నారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ సైబర్ క్రైమ్ ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సి ఆర్ పి) లో మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు తెలియజేశారు.

అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన “ స్పందన “ కార్యక్రమానికి మరియు గ్రామ సచివాలయాల ద్వారా( జూమ్ ద్వారా) కలిపి మొత్తం 128 పిటీషన్లు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా పోలీసు స్పందన విభాగం 9392926803 కు తెలియజేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సి.ఐ ఇందిర, దిశ సి.ఐ చిన్న గోవిందు, ఎస్సై కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



## మూతపడ్డ అన్నా క్యాంటీన్

**రాయదుర్గం టౌన్ న్యూస్** : తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి బాధలు తీరిస్తే, వాటిని మూసేయడం ద్వారా జగన్ సర్కారు అన్నార్తుల పొట్ట కొట్టిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. తన 50వారాల సెల్ఫీ చాలెంజిలో భాగంగా రాయదుర్గం పట్టణంలో వైసిపి ప్రభుత్వం మూసేసిన అన్న క్యాంటీన్ వద్ద సోమవారం ఆయన 35వ సెల్ఫి వీడియోను విడుదల చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 223 అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. పేద వాడికి అయిదు రూపాయలకే కడుపు నిండా అన్నం పెట్టాలనే సదాశయంతో చంద్రబాబు స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరుతో అన్న క్యాంటీన్లను నిర్మించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29లక్షల మందికి ఆహారాన్నందించామన్నారు. రూ .5కే పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్ మూసేయడానికి మనసెలా వచ్చిందని జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. అన్న క్యాంటీన్ తొలగించడం జగన్ రెడ్డి కక్ష పూరిత చర్యల్లో భాగమే అవుతుందని కాలవ తెలిపారు. గతంలో వార్షిక బడ్జెట్ లో రూ .200 కోట్ల ఖర్చు చేశామన్నారు. పట్టణాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే గ్రామీణులకు ఆకలి బాధలు తీర్చిన అన్నా క్యాంటీన్లు పేదలకు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. పేదల ఆకలి బాధలు వైసిపి ప్రజాప్రతినిధులకు శాపాలుగా మారుతాయని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.

### నడిమి వంక స్థలం ఆక్రమణకు

## గురవుతున్న ఎమ్మెల్యే పట్టించుకోరా?

### జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** :

నగరంలో ప్రధాన కాలువైన నడిమి వంక కాలువ అక్రమార్కుల చేతుల్లో ఆక్రమణ ఎమ్మెల్యే పట్టించుకోరా అని జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ప్రశ్నించారు. సోమవారం ఆమె నడిమి వంక, సోమనాథ్ నగర్ వంక ప్రాంతాలలో పర్యటించారు ఈ సందర్భంగా పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి దాదాపు 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేయాలని ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. నడిమి వంక కాలువకు సంబంధించి తపోవనం కూడలి నుంచి బస్ స్టాండ్ కి మరియు రైల్వే స్టేషన్ కి వెళ్ళే దారి మధ్యలో ఉండే నడిమి వంక కాలువ మీదుగా ఉండే సోమనాథ్ నగర్ వంతెన మరియు రోడ్డు నిర్మాణం అని ఇక్కడ పరిస్థితిని చుస్తున్నట్లయితే రోజు వేలాది మంది ఈ రహదారి గుండానే ప్రయాణించాల్సి ఉంటుందని కానీ ఇక్కడ పరిస్థితులు చూస్తే వంతెన నిర్మాణం,రోడ్డు సరిగా లేక వాహనదారులు చాలా ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. గత సంవత్సర కాలంలో నగరానికి వరదనీరు వచ్చి నడిమివంక పరిసర ప్రాంతాల వారు చాలా ఇబ్బందులు పడ్డారని అప్పుడు ఈ ఎమ్మెల్యే ముంపు ప్రాంతాలలో అడపా దడపా పర్యటించి నడిమివంకకు సంబంధించి ఇరువైపులా సేఫ్టీ గోడలు నిర్మిస్తామని వంక అక్రమార్కుల చేతిలో అన్యాక్రాంతానికి గురైంది ఆక్రమణకు గురైన వంక ప్రాంతాన్ని సర్వే చేయించి వంకని వెడల్పు చేస్తామని అలాగే నడిమి వంకలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తామన్నారు కానీ వరదలు వచ్చి పోయికుడా సంవత్సరం దాటిపోయిన ఇక్కడ సోమనాథ్ నగర్ వంతెన నిర్మాణం కానీ కాలువకు ఇరువైపులా సేఫ్టీ గొడలుకాని ఆక్రమణకు గురైన స్థలాన్ని తిరిగి తీసుకోవడం కానీ కాలువను శుభ్రం చేయడం ఇలాంటి చర్యలు ఎవి చేపట్టలేదన్నారు. నగర అభివృద్ధిలో ఎమ్మెల్యే వైఫల్యం చెందారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో నగర ప్రజలే నీకు తగిన గుణపాఠం చెప్తారని, జనసేన–టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని, మాకూటంతో నగరాన్ని సుందర అనంతగా తీర్చి దిద్దుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో నేడు ఎమ్మెల్యే పర్యటన



**యాడికి, మేజర్ న్యూస్** : నేడు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఓబులాపురం యాడికి గ్రామంలో పర్యటించినట్లు మండల వైసీపీ కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగానే రెండు గ్రామాల్లో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి రాబోతున్న ఎన్నికల్లో ఎలా నడుచుకోవాలో చర్చించుకున్నట్లుగా వారు తెలిపారు. ఇందుకు నాయకులు, కార్యకర్తలు అంతా మంగళవారం హాజరు కావాలని బొంబాయి రమేష్ నాయుడు తెలిపారు.

## లానేస్తం “ ద్వారా యువ న్యాయవాదులకు ఆర్థిక సాయం



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువ లాయర్లు వృత్తిలో నిలదొక్కుకునేలా ప్రభుత్వం వైయస్సార్ లానేస్తం ద్వారా అర్హులైన యువ లాయర్లకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందజేస్తున్నదని గ్రామ వార్డు సచివాలయ కోఆర్డినేటర్ శివారెడ్డి పేర్కొన్నారు. సోమవారంజిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైయస్సార్ లా నేస్తం పథకం ద్వారా అర్హులైన జూనియర్ న్యాయవాదులకు ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి న్యాయవాదుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లాలో అర్హులైన 37 మంది యువ న్యాయవాదులకు రెండవ విడతలో భాగంగా ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన యువ న్యాయవాదులకు గ్రామ , వార్డు సచివాలయ కోఆర్డినేటర్ శివారెడ్డి లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సాయం పత్రాలను అందజేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని వైయస్సార్ లా నేస్తం పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన జూనియర్ లాయర్లు ఏడాదికి రూ 60,000 చొప్పున రెండు విడతలు గా చెల్లిస్తూ మూడేళ్లకు గాను మొత్తం రూ. 1,80,000 స్టై ఫండ్ గా అందిస్తున్న ఈ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం అర్హులైన జూనియర్ న్యాయవాదులకు జూలై 2023- డిసెంబర్ 2023 ఆరు నెలలకు గాను ఒక్కొక్కరికి రూ.30,000 లు లబ్ధి జరగనున్నట్లు తెలిపారు.

## యువగళం పాదయాత్ర జనగళంగా మారింది

### నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి



**మడకశిర మేజర్ న్యూస్ :** టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర జన గళంగా ప్రజాదరణతో దూసుకోపోతున్నదని నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు .నారా లోకేష్ పాదయాత్ర 3000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న నేపథ్యంలో' సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం విలేకరులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఉమ్మడి అనంతపురం జిల్లాలో 9 నియోజకవర్గాలు 303 కిలోమీటర్లు యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తిచేసుకుందన్నారు .యువత కోసం, యువత భవిత కోసం ఈ పాదయాత్రను ప్రారంభించినప్పటికీ అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. లోకేష్ సభలకు, సమావేశాలకు ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతుపలుకుతున్నారన్నారు.ప్రజలంతా తమ సమస్యలను నారాలోకేష్ కి చెప్పుకొస్తున్నారు. తద్వారా వారి సమస్యలపై భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాలు , వారికి మేలు చేకూర్చే విధంగా భరోసా ఇవ్వగలిగారు అన్నారు . నిరాశ, నిస్పృహలతో వున్న ఆంధ్రా రాష్ట్ర ప్రజలకు లోకేష్ ఆశాకిరణంలా కనిపించార న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు భక్తర్, పట్టణ కన్వనర్ మనోహర్ ,మండల రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి ,బూత్ ఇంచార్జీ శ్రీనాథ్ రెడ్డి ,నియోజకవర్గ డాక్టర్ సెల్ అద్యక్షుడు కృష్ణమూర్తి ,బూత్ ఇంచార్జీ వైజాగ్ రమేష్ తదితరులు.

### భూ హక్కుల యాజమాన్య చట్టాన్ని

## తక్షణమే రద్దు చేయాలి

### - బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి

**మడకశిర మేజర్ న్యూస్ :** ప్రజా రాజ్యాంగ వ్యవస్థకు గొడ్డలి పెట్టులా అమలులోకి ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ హక్కుల యాజమాన్య చట్టాన్ని బేషరతుగా రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ సంఘం సభ్యుల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి డిమాండు చేశారు . తొలుత బార్ అసోసియేషన్ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించి అనంతరం పట్టణంలోని ప్రధాన రోడ్లలో భూ హక్కుల యాజమాన్య చట్టాన్ని అమలులోకి తెచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ నిరశిస్తూ నిరశన ప్రదర్శన చేపట్టారు. అనంతరం నిరశన ప్రదర్శన తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తహసిల్టార్ ముర్షావలి కి వినతి పత్రాన్ని అందించి ఈ చట్టం అమలులోకి తేవడం మూలానా భూమి యజమాని తీవ్ర నష్టాన్ని చవి చూడాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన చట్టం ద్వారా భూ కబ్బా దారులకు, అవినీతికి పాల్పడే అధికారుల పాలిట వరంలా, రైతుల పాలిట శాపంలా మారిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరి బాస్కర్, ఉపాధ్యక్షులు లోకేష్, ట్రెజర్ హనుమంత రాయుడు, జాయింట్ సేక్రేటరీ బాబు నాయక్ ,లైబ్రరీ సెక్రటరీ కృష్ణమూర్తి ,సీనియర్ న్యాయవాది నారాయణ గౌడ్ ,రాధాకృష్ణ, త్రిలోక్‌నాథ్, గోపాల రావు, జయరాం , కరియణ్ణ , నరశింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



### బాల్య వివాహాలను..

## అరికడదాం

### ఎస్సై బలరామయ్య



**అమడగూరు, మేజర్ న్యూస్:** సమాజంలో పట్టిపీడి స్తున్న బాల్య వివాహా లను అరికడదామని ఎస్సై బలరామయ్య పేర్కొన్నారు. సోమ వారం మండల పరిధి లోని కస్తూర్బా పాఠశా లలో బాల్య వివాహా లపై బాలికలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎస్సై బలరామయ్య, ఏబీఏం గోపాల్ లు మాట్లాడుతూ ప్రభు త్వం బాల్య వివాహా లను అరికట్టేందుకు కఠినమైన చట్టాలను రూపొందించిందని అయినా గ్రామీణ ప్రాంతాల్లో తెలిసి తెలియక బాల్య వివా హాలను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారని అలాంటి వివాహాలకు స్వస్తి పలకాలని వారు సూచించారు. అంతేకా కుండా బాలికలు, బాలురు చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులు తేడా చూపిస్తున్నారని, బాలికలను మధ్యలోనే చదువు మాన్పించి చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేసి తమ బరువు దించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే బాలురులను ఉన్నత చదివిస్తారని బాలిక లను మాత్రం చిన్న చూపు చూసి మధ్య లోనే చదువు మానిపి స్తున్నారని ఇలాంటి తేడాలను తల్లిదం డ్రులు చేస్తున్నారని బాలికలు ఉన్నత చదువులు చదివితే ఆ కుటుంబం, ఆ ప్రాంతం, రాష్ట్రం, దేశం ముందుకు పోతుం దన్నారు. ఇప్పటికైనా బాలికలను ఉన్నత విద్య అందించేందుకు తల్లి తల్లిదండ్రులు కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ వెంకటర మణమ్మ, పోలీస్ సిబ్బంది చంద్రహాస్, మున్నా, కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిదినాలను

## 200 రోజులకు పెంచాలి



**కదిరి, మేజర్ న్యూస్ :** గ్రామీణ ఉపాధి హామీ పథకం పని దినాలను 200రోజులకు పెంచాలని కదిరి ఆర్డీవో వంశీకృష్ణకు ప ఏపీసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ షానవాజ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షానవాజ్ మాట్లాడుతూ వలస కరువు నివారణ కొరకు ఉపాధి హామీ పనులు తక్షణమే ప్రతి గ్రామంలోనూ ప్రారం భించి కష్ట జీవులను ఆదుకోవాలన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ప్రకారం పౌరులకు పని చేసే హక్కును చట్టబద్ధంగా చేస్తూ 2005వ సంవత్సరము ఉమ్మడి జిల్లా అనంతపురం బండ్లపల్లి గ్రామంలో ఆనాటి కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ గ్రామీ ణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రూపొందించి, ప్రకారం గ్రామీణ కూలీలకు ఏడాదికి 100 రోజుల పని కల్పించి వేతనం చెల్లించింది. ప్రస్తుత పరిస్థితుల్లో రైతు కూలీలకు 100 రోజుల పని దినాలు కూలీ రేట్లు గిట్టుబాటు కాక ప్రతి గ్రామం నుండి చాలా మని రైతు కూలీలు ఇల్లు వదిలి పెట్టి పక్క రాష్ట్రాలకు కేరళ బెంగళూరు లకు వలస పోతున్నారని, తక్షణమే కదిరి నియోజకవర్గంలో ఆరు మండలాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిని ప్రారం భించాలన్నారు. 200 రోజులు పాటు పని దినాలను పెంచాలనీ ఉపాధి హామీ కూలి పని రేట్లు కూడా పెంచాలని, కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వారి వారి ఖాతాలోకి బిల్లులను జమ చేయాలని ఫస్ట్ ఎయిడ్ మెడికల్ అందుబాటులో ఉంచా లని, పనిచేసే ప్రదేశం లో వ్యవసాయ కూలీ మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స గ్రేషియా చెల్లించా లన్నారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం పనులు సక్రమముగా జరగే విధంగా చూడాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ అధ్యక్షుడు ఖుదాబకష్, అష్రఫ్, కదిరప్ప, ముని కుమార్, కదిరి రూరల్ మండల అధ్యక్షుడు నాగేంద్ర, ఎం ఎస్ ఏ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, ఉపేంద్ర, హైదర్ వలీ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోండి

### సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన సామకోటి ఆదినారాయణ



సత్యసాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రం ఆర్డీవో ఆఫీస్ దగ్గర అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షకు అఖిలపక్ష నాయకులతో కలిసి మద్దతు తెలియజేసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ గారు అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా ఈ మేరకు సోమవారం నాడు అక్కడున్నటువంటి బాధితుల సమాచారం మేరకు ఆయన మాట్లాడుతూ 8 లక్షల మంది ఏజెంట్ల మనోవేదన ఏడు రాష్ట్రాలను కుదిపేస్తున్న కుంభకోణం అధిక వడ్డీకి ఆశపడిన చిరుజీవుల నుంచి డిపాజిట్లు సేకరించి నిండా ముంచేశారని వేల కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేశారని ఆ డబ్బుతో ఆస్తులు కొన్నారుల్ని ఆ ఆస్తులను అమ్మి బాధితులను కష్టాల నుంచి గట్టెక్కించాల్సిన ప్రభుత్వ పెద్దలు వాటిని అక్రమంగా దక్కించుకునే ఎత్తులు వేస్తున్నారని అసలు ఆస్తులు ఉన్నాయా.. బ్యాంకుల్లో డబ్బు ఏమైంది నాలుగేళ్ల నుంచి నిరవధికంగా పోరాడుతున్న అగ్రిగోల్డ్ బాధితుల గోడు వినేదెవరని పదివేల కోట్ల రూపాయల అగ్రిగోల్డ్ కుంభకోణంలో ఇప్పటివరకు చోటు చేసుకున్న పరిణామాల సమాహారమిదిఅని అతిపెద్ద ఆర్థిక కుంభకోణంగా సంచలనం రేపిన అగ్రిగోల్డ్ వ్యవహారంలో ఏళ్లు గడుస్తున్నా బాధితులకు న్యాయం దక్కడం లేదని సామాన్య ప్రజలు పైసా పైసా కూడబెట్టిన సొమ్మును 1995 నుంచి అగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిట్ చేశారు కనుక అగ్రిగోల్డ్ బాధితులను తక్షణమే వారి డబ్బు వారి వారి ఖాతాలో పడే విధంగా ఈ ప్రభుత్వం చూడాలని లేకపోతే ఈ బాధితులతో పాటు ఎంతటి వరకు అయినా మేము పోరాడడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బొగ్గం శ్రీనివాసులు,కొత్తచెరువు మండల అధ్యక్షుడు పూల శివప్రసాద్,ఆర్ మారుతి,పవన్ కళ్యాణ్,సిపిఐ పార్టీ నాయకులు బ్యాల్ అంజి,జిల్లా అధ్యక్షుడు శబరి ఖాన్,లక్ష్మిరెడ్డి, శీన,గౌస్,నాగేంద్ర తదితరులు అగ్రిగోల్డ్ బాధితులు ప్రజలు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుడు బోయ మల్లేష్‌కు ఆర్ఈఎఫ్ నాయకుల పరామర్శ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధ్యాయుడు బోయ మల్లేష్‌ను రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అర్ ఈ ఎఫ్ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్ రామచంద్ర, గౌరవాధ్యక్షుడు వలిగొండ రామకృష్ణ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ సోమ వారం పరామర్శిం చారు. వారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేయలేదని ప్రభుత్వం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఆత్మహత్య ప్రయత్నం చేసుకొని ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న టీచర్ బోయ మల్లేష్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మెరుగైన చికిత్స ఇవ్వమని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేశు జిల్లా ట్రెజరీ భైరవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా అరెస్టు చేసిన

## సిపిఎం నాయకులను విడుదల చేయాలి



**-రోడ్డుపై బైఠాయించిన ఇంటి స్థలాల బాధితులు**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం దగ్గర పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పొజిషన్ లోకి వెళ్లకుండా అడ్డుకుంటూ, పలువురు పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు అడ్డుపడుతుండంతో సోమవారం సిపిఎం పార్టీ నాయకుల మద్దతుతో బాధితులు ఇంటి స్థలాల్లోకి వెళ్లడంతో గోరంట్ల పోలీసులు సిపిఎం నాయకులను అరెస్టు చేసి సోమందేపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. విషయం తెలుసుకున్న ఇంటి స్థలాల బాధితులు వందల మంది సోమందేపల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకొని రోడ్డుపైన బైఠాయించి సిపిఎం నాయకులు వెంటనే విడుదల చేయాలని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయాలలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్క పేదవారికి 90 రోజుల్లో ఇంటి స్థలాలు ఇస్తామని డొల్ల కబుర్లు చెబుతుందని పాలసముద్రం సమీపంలో పేదలకు ఇల్లు పట్టాలు కేటాయించి పొజిషన్లకు వెళ్లకుండా ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారని కార్యాలయాల చుట్టూ తిరిగి అలిసిపోయిన ఇంటి స్థలాల బాధ్యతలకు సిపిఎం పార్టీ మద్దతు ఇవ్వడంతో అధికార పార్టీ తొత్తులుగా మారిన ప్రభుత్వ అధికారులు సిపిఎం పార్టీ నాయకులను ఇంటి స్థలాల బాధ్యతలను మహిళలని చూడకుండా విచక్షణారహితంగా వందల మంది ఉన్న మహిళలను కేవలం ఇద్దరు మహిళా పోలీసులు అధిక సంఖ్యలో పురుష పోలీసులతో అరెస్టు చేశారని ఇది మానవ హక్కుల ఉల్లంఘన అని పేదలకు న్యాయం చేయవలసిన అధికార యంత్రాంగం అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని విమర్శించారు, పలువురు అధికార పార్టీ నాయకులు పేదల పట్టాలను అన్యాక్రాంతం చేసుకుని పేదలను ఇంటి స్థలాలకు వెళ్లకుండా అడ్డుపడుతున్నారని ఎద్దేవా చేశారు, ముఖ్యమంత్రి ప్రతి పేదవాడికి ఇంటి స్థలాలు కల్పించాలని చెబుతున్నా కానీ అధికార పార్టీ నాయకులు సొంత లాభంగా భావించి ఒక్కొక్క నాయకులు పది నుంచి 20 ఇంటి పట్టాలను ఆక్రమించుకొని అధికారాయంతరంగాన్ని అడ్డుపెట్టుకొని పేదలకు మోసం చేస్తున్నారని పేదలకు ఇంటి స్థలాలు కల్పించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ పేదల పక్షాన నిలబడి ఎంతటి పోరాటానికన్నా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దన్న, హనుమయ్య, వెంకటేష్, పెనుకొండ గంగాధర్, పలువురు సిపిఎం నాయకులు ఇంటి స్థలాల బాధితులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త తండ్రికి ఆర్థిక సాయం

**రాప్తాడు, మేజర్ న్యూస్ :** రాప్తాడు గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న టీడీపీ కార్యకర్త వరికూటి రవి తండ్రి నాగన్న (డయాలిసిస్ పేషెంట్ )కి టీడీపీ నాయకులూ ఆర్థిక సాయం చేశారు. కన్వీనర్ పంపు కొండప్ప రూ. 2000లు, సాకే జయరాముడు రూ. 10000లు, పామళ్ల కొండప్ప రూ. 2000ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూటూరు రామకృష్ణ, పంపు ఇంద్ర, గేట్ సత్తి, ఆంజనేయులు, సి వెంకటేష్, దండు మురళి, రామినేపల్లి రాము, తలారి శివ తదితరులు పాల్గొన్నారు.



## 13న ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిబిరం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాయి నగర్ (షిరిడి సాయిబాబా గుడి దగ్గర) లో గల స్పందన ఆసుపత్రిలో ఈ నెల 13వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30వరకు ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిబిరమును నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సోనియా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ ఆశలను, శాస్త్ర విజ్ఞానం, అనుభవం, నైపుణ్యంతో సఫలీకృతం చేయడమే మా లక్ష్యము అని వారు తెలిపారు. ప్రత్యేక అనుభవం కలిగిన డాక్టర్ ప్రియాంక రెడ్డి చే వైద్య చికిత్సలను నిర్వహించబడి, తగిన సలహాలు సూచనలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఐవిఎఫ్ ప్యాకేజీలపై 25 వేల రూపాయలు తగ్గింపు కూడా ఇవ్వబడునని తెలిపారు. కావున సంతానం లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## నాదెండ్ల మనోహర్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారి స్వగృహంలో విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రజల కోసం విశాఖ జంక్షన్ తెరవాలని కోరితే అరెస్టు చేయడం, హేయమైన చర్య అని వారు తెలిపారు. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవ్వరు కూడా భయపడనని వారు ధీమా వ్యక్తం చేశారు. అలాగే ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నా మీద పెట్టిన అక్రమ కేసులు కూడా తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, అదేవిధంగా నా భార్య నా కుటుంబం మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టిన దీటుగా, చట్టపరంగా ఎదుర్కొంటామని వారు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో మాకు ప్రజలు అండగా ఉన్నారని, వచ్చే 2024 ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, ఈ కేసులపై న్యాయ విచారణ జరిపి, చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శివాలయంలో పోటెత్తిన భక్తులు

**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శివాలయంలో కార్తీకమాస చివరి సోమవారం కావడంతో భక్తులు లక్ష కార్తీక దీపాలను వెలిగించారు. అనంతరం భక్తులు శివ దర్శనం చేసుకున్నారు.



## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోగిర గ్రామానికి చెందిన బోయ కారిగి ఆంజనేయులు కుమారుడు నాగార్జున(23) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు సోమవారం నాగార్జున ముష్టి కోవెల గ్రామంలో భవన నిర్మాణ పనులకు వెళ్లి సెంట్రింగ్ సీట్లను తొలగించడానికి ఇనుప మిచ్చెను వేస్తుండగా ప్రమాదవశాస్తూ విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురయ్యాడు. స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.



**నాగార్జున (ఫైల్ ఫోటో)**

## యూనిసెఫ్ నిధికి విరాళాల సేకరణ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సూర్య హై స్కూల్ విద్యార్థులు యూనిసేఫ్ డే సందర్భంగా విరాళాలను వసూలు చేసి ఆ నిధికి ఇవ్వడం జరుగుతుందని హెచ్ఎం నరేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విరాళాలు విద్యార్థులు తలిదండ్రులు లేని నిరుపేదల పిల్లల చదువు కోసం ఆరోగ్యం కోసం సేకరిస్తున్నట్లు వారు తెలిపారు. ఇటీవల జరిగిన ఇజ్రాయిల్ గాజ్ దాడుల్లో గాయపడిన చిన్నారులకు ఈ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుతి, శ్రీనివాసులు, ప్రభావతి, జ్యోతి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




### మానవత్వాన్ని

## చాటుకున్న డోలా రాజారెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 27వ వార్డు ఇంచార్జ్ డోలా రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా పట్టణ ప్రజలను, పేద విద్యార్థులను, ఆలయాలకు విరాళాలు, ప్రమాదవశాత్తు బాధితులకు, మృతి చెందిన కుటుంబాలను ఆదుకొనుట, వివిధ రూపాలలో ఆదుకుంటూ తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొని, పట్టణ ప్రజలు యొక్క మన్ననలు పొందుతున్నారు. ఇందులో భాగంగానే 27వ వార్డు ఇందిరమ్మ కాలనీలో గల చౌడేశ్వరి దేవాలయానికి వాటర్ ట్యాంక్ అవసరం ఉన్న విషయాన్ని తెలుసుకొని, వెనువెంటనే పదివేల రూపాయల విరాళం ఆలయ కమిటీ వారికి అందజేసి, తన భక్తిని, మానవత్వాన్ని చాటుకున్నారు. తదుపరి ఆలయ కమిటీ అర్చకులు డోల రాజారెడ్డి పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించి, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### తాడిపత్రి రూరల్ సీఐపై

## ఫిర్యాదు చేసిన దళిత నాయకులు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి రూరల్ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి పై డి. ఐ. జి కి సోమవారం దళిత నాయకులు స్పందన లో ఫిర్యాదు చేయడం జరిగినది. గత శుక్రవారం భార్య భర్త విషయంలో బాధితురాలు తరపున మాట్లాడడానికి వెళ్లిన దళిత నాయకుల పై సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి తన చాంబర్లోకి పిలుచుకోకుండా దాదాపు రెండు గంటల పాటు ఆఫీస్ ముందు నిలబెట్టడంతో అనంతపురం రేంజ్ డీఐజీకి ఫోన్ చేసి చెప్పినందుకు సీఐ లక్ష్మీ కాంత్ రెడ్డి కోపస్తులై దళితనాయకులైన మేము చెప్పుకోలేని భాషలో తిడుతూ డీఐజీకి చెప్తే భయపడతాం అనుకున్నారా మీలాంటి లుచ్చా గాళ్ళకు అని అంటూ భయభ్రాంతులకు గురిచేస్తూ గట్టిగా అరుస్తూ కొట్టడానికి మీద మీదకి వచ్చి కానిస్టేబుల చేత బలవంతంగా గెంటి వేయించిన విషయమైఫిర్యాదు చేయడం జరిగింది. ఇరువురు అధికారులు అనంతపురం జిల్లా రేంజ్ డీఐ.జీ మరియు జిల్లా ఎస్పీ విచారించి తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద పుల్లయ్య ,చిన్న ఆంజనేయులు ,రాజు , పుల్లయ్య రాజారత్నం శివుడు రాజకుల్లాయప్ప, నరసింహు సూర్యుడు ,కూల్లాయప్ప , రామాంజనేయులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల కష్టాన్ని మింగేస్తున్నారు..మార్చేయండి - సిపిఐ



యాడికి, మేజర్ న్యూస్ : రెక్కల కష్టంపై కష్టపడి ఉదయం నుంచి మగ్గంపై ఆధారపడి జీవిస్తున్న చేనేతల కష్టాన్ని కొందరు హరించకపోతున్నారని సిపిఐ నాయకులు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని కులాలకు అతీతంగా కులవృత్తులకు చేనేత వృత్తిని ఎంచుకున్నారని జీవన ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న సమయంలో కొద్ది మంది క్లస్టర్ల రూపంలో కార్మికులకు మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవసాయం మొదటి స్థానం అయితే రెండో స్థానం చేనేత రంగం అని వారు తెలిపారు. క్లస్టర్ల ద్వారా చేనేతలకు న్యాయం జరుగుతుందని ఏర్పాటు చేసిన నిరుపేద కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. స్వార్థపరులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు వారి వారి వ్యక్తిగత వాటికి ఉపయోగించుకుంటున్నారని వారు ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న క్లస్టర్లని రద్దుచేసి తిరిగి నూతనంగా ప్రారంభించాలని వారు తెలిపారు. వారిని తొలగించకపోతే సిపిఐ పార్టీ తరపున ఆందోళన చేపడతామని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వడ్డే రాముడు, రాఘవ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన



**లేపాక్షి మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సోమవారం ఉదయం హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్,యస్ ఐ గోపి విద్యార్థులకు ఈవిటీజింగ్ పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ముఖ్యంగా విద్యార్థినులు ఇతరులతో వేదింపులకు గురికాకుండా తగిన సూచనలు,సలహాలను నివృత్తి చేసారు. అదేవిధంగా దిశ యాప్,బాల్య వివాహాలు చేసుకోవడం వలన కలిగే అనర్థాలను గురించి వివరించారు.

## పుట్టపర్తిలో సంబరాలు చేసుకున్న టిడిపి నేతలు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర 3000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి లో ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. సోమవారం సాయంత్రం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని హనుమాన్ కూడలిలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ చంద్రన్న ఆశయానికి ప్రతిరూపంగా... యువతరానికి ఆదర్శంగా ప్రజలతో కలిసి 3000 కిలోమీటర్ల పాదయాత్రను నారా లోకేష్ పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అమ్మినేని కేశవ నాయుడు, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఆవుల సుబ్రహ్మణ్యం, బీసీ నాయకులు దయ్యాల ఉమాపతి, నారాయణప్ప, మైనార్టీ నాయకుడు కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మన్న దేవాలయం వద్ద కార్తీక వనభోజనాలు



**లేపాక్షి మేజర్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కొండూరు గ్రామంలో వెలిసిన బొమ్మన్న దేవాలయం లో అయ్యప్ప స్వామి భక్తులకు కార్తీక వనభోజనాలను సోమవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు,మండల కన్వీనర్ జయప్ప,అంబికా లక్ష్మీనారాయణ, గ్రీన్ పార్క్ నాగరాజు,బేవనహళ్లి ఆనంద్,మాజీ ఎంపీపీ ఆనంద్,సర్పంచ్ సిద్ధార్థ,మాజీ సర్పంచ్ శ్రీరామప్ప ,సిద్ధ లింగప్ప,డీలర్ నంజుండప్ప, అశ్వర్థప్ప,తిమ్మగానిపల్లి వెంకటేష్, నాగప్ప, ప్రసాద్,ఈశ్వర్, తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అక్షింతలు వితరణ



**నల్లమాడ, మేజర్ న్యూస్:** నల్లమాడలో ఉన్న శ్రీరామ దేవాలయం నందు అయోధ్య రాముని అక్షింతలు సమర సతసేవ ఫౌండే షన్ ఆధ్వర్యంలో సోమవారం వితరణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ డివిజ న్ ధర్మ ప్రచారక్ సుధా కర్, ఎస్ ఎస్ఎఫ్ అధ్యక్షులు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మేష శంకర ప్రస్తుతం సమాజంలో కాలానికి అనుగుణంగా పూర్వం శ్రీరామచంద్రుని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అదేవి ధంగా కట్టుబొట్టు పిల్లల కు నామకరణం విషయాలలో జాగ్రత్తలు పాటించా లని హిందువులు మేల్కొని హిందూ జాతిని కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా హిందూ సంప్రదా యాన్ని గుర్తుంచుకునే విధంగా ఉండాలని ప్రతి రోజు దీపారాధన చేయాలని, గ్రామ దేవాలయంలో ప్రతి ఒక్కరు వారానికి రెండు మూడు రోజుల దీపారాధనతోపాటు దైవారాధన చేయాలని వివరించారుఎస్ ఎస్ ఎఫ్ సభ్యుల ఆధ్వ ర్యంలో మండలంలోని అన్ని పంచాయతీలకు ఎస్ ఎస్ ఎఫ్ సభ్యు లు , గ్రామ పెద్దలు, భజన మండలీ సంఘాల ఆధ్వర్యంలో వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గోపా లయ్య, అశోక్ కుమా ర్, మీ సేవ వాసు, రవీంద్రగుప్త, కే శంకర ,మనోహర, ఆదినారాయణ, ఎర్ర వంకపల్లి గంగులప్ప, రమణారెడ్డి, వెంకటేష్ దేరంగుల, చిన్న అప్పల నాయుడు, రామాంజనేయులు , టీ నాగభూషణం, జై నరసింహులు, ఎస్ కేశవరెడ్డి, నల్లమాడ అన్ని గ్రామాల భజన మండలి సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## హెచ్ఎంకు షోకాజ్ నోటీసు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురంలోని శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక ఉన్నత పాఠశాల లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని హెడ్మాస్టర్ వెంకటేశు వాతలు పడేలా కొట్టిన ఘటనపై డిప్యూటీ డిఈవో శ్రీనివాసరావు విచారణ నివేదిక ఆధారంగా డిఈవో వి నాగరాజు సోమవారం హెచ్ఎం కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

### మా గ్రామాలకు రోడ్డు ఏర్పాటు చేసుకుంటే

# కేసులు బనాయిస్తారా ? గిరిజనుల ఆవేదన

**-తహశీల్దార్ కార్యాలయం ముందు గిరిజనులు బైఠాయింపు**



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గేమ్ నాయక్ తండ పంచాయతీ పోమే నాయక్ తండా ప్రజలు సోమవారం తహశీ ల్దార్ కార్యాలయం ముందు మాకు న్యాయం చేయాలం టూ నిరసన కార్యక్ర మం చేపట్టారు. అనంతరం సమ స్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ శోభా సువర్ణమ్మకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ నాయకుల తో పాటు అధికారులు గ్రామాల్లో ఉండే సమ స్యలను పరిష్కరి స్తామని చెబుతుం టారని మా గ్రామంలోకి ఇంతవరకు అంబు లెన్స్ కూడా రావడం లేదని ఎన్నోసార్లు విన్నవించిన లాభం లేకపోయిందన్నారు. ఈ బాధలన్నీ భరించలేక గ్రామస్తు లంతా కలిసి తవళం నుండి పోమి నాయక్ తండ వరకు రోడ్డును ఏర్పాటు చేసుకుం టుంటే మాపై కేసులు బనాయించారని గ్రామంలో ఉండే పెద్దలు కూడా పూర్వం రోడ్డు ఉండేదని తెలుపుతున్నారు. కానీ బాగేపల్లి కి చెందిన నాగరాజు ఇక్కడ భూములను కొని రోడ్డును సైతం ఆక్రమించుకున్నాడు ఇంతమంది గ్రామస్తు లు బాధలు పడుతుం టే రోడ్డు వేసుకున్నం దుకు కూడా మా గిరిజనులపై నాకు నష్టం వాటిల్లిందని 14 మందిపై కేసు నమోదు చేయించాడు పై విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అధికారులు ఉన్నతాధి కారులు పరిశీలించి మాకు రోడ్డు సౌకర్యం కల్పించడంతోపాటు మాపై పెట్టిన కేసులను ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని తండాల ప్రజలు తెలుపు తున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మూడే ప్రసాద నాయక్ రవీంద్ర నాయక్ తో పాటు ఆయా తండాల గిరిజనులు పాల్గొన్నారు.

## సర్వేయర్ పై అసభ్య పదజాలంతో దూషించారని పోలీసులకు ఫిర్యాదు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయ సర్వేయర్ అపర్ణను చెరువాండ్లపల్లి గ్రామా నికి చెందిన దేరంగుల గంగులప్ప అసభ్య పదజాలంతో దూషించారని నల్లమాడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సర్వే రపర్న తెలిపిన వివరా ల మేరకు.. వంకర కుంట గ్రామం పొలంలో ప్రభుత్వ సూచనల మేరకు మీ సర్వే నిర్వహించడం జరిగిందని, రీ సర్వే జరిగిన సమయంలో 433-12 సర్వే నెంబర్ నందు ఈ సర్వే జరిగిన సమయంలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సర్వే నిరంజన్ జరిగిందన్నారు. అయి తే వారికి అనుకూ లంగా సర్వే చేయలే దని తనపై తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం తనకు విధులు కాటకం కల్పించి దుర్భాష లా డారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనపై దాడి చేయడా నికి సైతం కొంతమంది వ్యక్తులు కార్యాలయం లోకి రావడం జరిగిం దని వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు



**లేపాక్షి మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలోని ఎంజిఎం ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు ఆదివారం జరిగిన ఆర్టీటీ అనంతపురం వారి జిల్లా స్థాయి అండర్-18 విభాగంలో లేపాక్షి మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫుట్బాల్ పోటీల్లో ప్రతిభ చాటినట్టు పిడీ రామాంజినేయులు సోమవారం తెలిపారు. ఫైనల్ పోటీల్లో హిందూపురం,లేపాక్షి జట్లు తలపడగా అంతిమ విజేతగా లేపాక్షి జట్టు నిలిచిందన్నారు. అయితే ఈ జట్టు నందు క్రీడాకారులందరు పులమతికి చెందిన వారు కావడం విశేషం అన్నారు. ముఖ్యంగా బాలికల అండర్-18 విభాగం ఫుట్బాల్ పోటీల్లో వరుసగా రెండవసారి విజేతలుగా నిలిచినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా ఫుట్బాల్ అధ్యక్షులు జే.వి.అనిల్ కుమార్, కార్యదర్శి సలీం, ఆర్డిటీ ఫుట్బాల్ లీగ్ కోఆర్డినేటర్ కిషోర్, స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు బీఏ లోక్ నాథ్,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సోమగట్టలో పాఠశాల తనిఖీ



**రొళ్ల, మేజర్ న్యూస్ :** రొళ్ల మండలంలోని సోమగట్ట, చిగామతిగట్ట గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంఈఓ శ్రీధర్ తనిఖీ చేశారు.పాఠశాల వార్షిక తనిఖీ లో భాగంగా ఎండీఎం ,సీసీఈ , స్టూడెంట్స్ అటెండన్స్ టీచర్స్ అటెండన్స్, మధ్యాహ్న భోజనంలో ఎగ్స్ ,చిక్కిల పంపిణీ, వంటకాల నాణ్యత, లెసన్ ప్లాన్ టీచర్స్ డైరీ, రిజిష్టర్లు ఇతర రికార్డులన్నీ పరిశీలించారు.అనంతరం సోమగట్ట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో నాడు -నేడు కింద చేపట్టిన పనులు 90 శాతం పూర్తి కాగా మిగిలిన పనులు వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని సూచించారు.

## బెలుగుప్పలో ఘనంగా శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు

**కురుబల ఆరాధ వాయిద్యమైనా డోలుతో, గొరవయ్యాల నృత్యంతో పురవీధులలో శ్రీ కనకదాస చిత్రపటం ఊరేగింపు**

**డీజే పాటలకు స్టెప్పులేసిన యువకులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో కురుబ సంఘం ఆధ్వర్యంలో కురుబల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక శ్రీ రేవణ సిద్దేశ్వర కంబళ్ళ సొసైటీ ఆవరణంలో ఏర్పాటుచేసిన మండపంలో శ్రీ భక్త కనకదాస చిత్రపటాని నుంచి చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రీ కనకదాస విగ్రహ ఏర్పాటుకు నాంది పలుకు తుపురోహితుడు రాంబాబు చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా చాబల గురువులయ్య అర్జున్ స్వామి, రాజహంస శ్రీనివాస్, కొనకొండ్ల రాజేష్ పాల్గొన్నారు. వారిని స్థానిక కురుబ సంఘం నాయకులు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. సాయంత్రం వాహనానికి పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శ్రీ కనకదాస చిత్రపటాన్ని ఉంచి వాహనం ముందు మహిళలు చిన్నారులు, హారతులతో ఊరేగింపులో పాల్గొన్నారు. గోరవయ్యాల నృత్యాలతో డప్పు కొట్టే కళాకారులతో విన్యాసాలతో ఎంతోఆకట్టుకున్నాయి కనకదాస చిత్రపటాన్ని పురు వీధుల గుండా గ్రామమంతా ఊరేగించారు. "కురుబరు నావుకురుబరు" అనే డిజె సాంగ్స్ కు యువకులు స్టెప్పులెయ్యడం జరిగింది. అనంతరం వచ్చిన వారికి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుబ సోదరులు, సోదరిమణులు పాల్గొన్నారు.



## ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి అందరికీ సమన్యాయం చేయడం ఉద్దేశంతోనే విద్యార్థులకు, నిరుద్యోగులకు, క్రీడల పైన ఆసక్తి ఉన్నవారికి ఆడుదాం ఆంధ్ర కిట్లను ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, కన్వీనర్ జోజోడు కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కిట్లు ఉపయోగించుకుని ఆడిన వారికి రాష్ట్రంలో క్రీడలపై ఎంత అభిమానం ఉంటే దాదాపు 12 కోట్లు పైబడి ఖర్చుతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ ఇంచార్జ్ ఈశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్, హరినాథ్ రెడ్డి, బద్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

### రూ. 91.5 లక్షలతో నిర్మించిన

# సి.సి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



**కదిరి,మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండలం లోని తుమ్మల ఆర్అండ్ బి రోడ్డు నుండి దీన్నే మీదపల్లి , కుమ్మరోల్లపల్లి వరకు రూ. 91.5 లక్షల రూపాయలతో నూత నంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ను కదిరి శాసనస భ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో తుమ్మల ఆర్ అండ్ బి రోడ్డు నుండి దీన్నేమీదపల్లి వయా కుమ్మరోల్లపల్లి వరకు రూ. 91.5 లక్షల రూపాయలతో దశాబ్దాల కాలంగా నిర్మాణానికి నోచుకో నటువంటి సిమెంట్ కాంక్రీట్ రోడ్డును నిర్మించు కున్నామ న్నారు. మన ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 100 సంవత్సరాలు మన్నిక కలిగిన రోడ్లను నియోజకవర్గ వ్యాప్తం గా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను వేసుకోగలగామన్నారు. ప్రతి గ్రామ సచివాల యం పరిధిలో ఉపాధి హామీ పథకం, గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమం, ఈ.ఏ.పిల నిధులతో దాదాపు కోటి రూపాయలకు పైగా ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టామని తెలి పారు. గత 30 సంవ త్సరాలలో వేయన టువంటి రోడ్లను కదిరి నియోజకవర్గంలో వేసి చూపించామన్నారు. జగనన్న ప్రభుత్వంలో గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో నే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టి ప్రజల మన్ననలను పొందా మన్నారు. వీటన్నిటిని చూసి ఓర్వలేని చంద్రబాబు నాయు డు, వారి దుష్ట చతుష్ట వం జగనన్న పై బురదజల్లే కార్యక్ర మాలు చేస్తున్నారని, వీటిని ప్రజలు తిప్పి కొట్టాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు.
విడపనకల్లు, పుట్లూరు


### తరగతి గది మరమ్మతులకు

# ఆర్థిక సహాయం

**- దాతలను అభినందించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో తరగతిగది మరమ్మతుల కోసం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అనంతపురం పరిధిలోని రాచానపల్లి గ్రామం వద్దనున్న సిప్లాన్ డ్రగ్స్ హెచ్ఆర్ , ఐఆర్ సీనియర్ మేనేజర్ ఎస్.ఎండి ఇర్ఫాన్ సిఎస్ఆర్ యాక్టివిటీల కింద కురుగుంట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో తరగతిగది మరమ్మతుల కోసం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రూ. 2.10 లక్షల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, రెసిడెన్షియల్ డిసిఓ మురళీకృష్ణ పాల్గొన్నారు.

# డబ్బులు ఇవ్వండి.. ఇండ్లను కట్టించండి

**-లబ్ధిదారుల ఆందోళన**



**యాడికి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఇంటి నిర్మాణం పనులు నిర్లక్ష్యంగా సాగుతున్నాయని అధికారులు లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకొచ్చి నిర్మాణాలు వేగవంతం చేయాలంటూ తెలిపారు ఇదంతా ఇలా ఉంటే గతంలో 35వేల రూపాయలు ఇస్తే కాంట్రాక్టర్ ఇల్లు నిర్మిస్తాడని లబ్ధిదారులకు తెలిపి వారి వద్ద నుంచి 35 వేల రూపాయలు తీసుకున్నారు. అప్పటినుంచి తాడపత్రి కి చెందిన కాంట్రాక్టర్ పనులు చేయకపోగా మీ డబ్బులు తిరిగి ఇస్తానని చెక్కులు ఇస్తానంటూ చెప్పుకొని వచ్చారని సోమవారం జగనన్న ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు చివరకు మరొక కాంట్రాక్టర్ మీరు నిర్మించుకుంటే మాకు అభ్యంతరం లేదని మీరు ఎవరైనా నిర్మించుకోలేని స్థితిలో ఉంటే మేము నిర్మిస్తామంటూ లబ్ధిదారులకు తెలిపారు సోమవారం లబ్ధిదారులంతా ఎంపీడీవో లక్ష్మీ నరసింహ తెలపగా మరొక కాంట్రాక్టర్ బ్రహ్మానంద రెడ్డికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అప్పచెప్పినట్లు విశ్వనీయ సమాచారం సోమవారం లబ్ధిదారుల ఆందోళన చేయడంతో అధికారులు నూతన కాంట్రాక్టర్ ని పిలిపించారు. ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ మాకు నష్టం వచ్చిన పర్వాలే మీ ఇళ్ల నిర్మాణం చేపడతామని అలా తొందర పెట్టేవారు ఎవరైనా ఉంటే మీరే స్వయంగా ఆ నిర్మాణాలు చేపట్టుకుంటే మీ డబ్బులు వచ్చేలా చేస్తామని లేక మీరు నిర్మించుకున్న మాకు అభ్యంతరాలు లేవని లబ్ధిదారులు తెలిపారు. చందన రోడ్ ఉన్న లేఔట్ లో నిర్మాణాలు కోసమని 35వేల రూపాయలు డబ్బులు ఇచ్చి రోజులు గడుస్తున్న వాటి పనులు సాగలేదని ఇటు అధికారులు మాపై ఒత్తిడి తెస్తున్నారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంట్రాక్ట్ చేతకాక వాటిని వదిలేసిన మాట వాస్తవమేనని ప్రస్తుతం నేను యాడికి మండలానికి చెందిన వ్యక్తిని కాబట్టి మీకు ఎలాంటి సమస్య రాకుండా చూస్తానని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు దీంతో వారు వెనుతిరిగారు.

### భక్తులతో

# కిటకిటలాడిన కోన క్షేత్రం..

**-ముగిసిన కార్తీక మాసం**



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోనక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. మండలంలోని శివాలయాలకు భక్తులు భారీ ఎత్తున చేరుకొని పూజలు నిర్వహించారు. సోమవారం కార్తీక మాసం చివరి రోజున కావడంతో శివాలయంలోని స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కోన కోనేరులో స్నానాలు ఆచరించి స్వామివారికి ప్రత్యేకంగా పాలాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు మడిబట్టలతోనే ఆలయం వెలుపల ఉసిరికాయలు పిండి వంటకాలపై దీపాలు వెలిగించి భక్తి చాటుకున్నారు. సోమవారం కోనక్షేత్రం పండగ వాతావరణం నెలకొంది. అనంతరం పోటాపోటీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం కార్తీక మాసం చివరి రోజు కావడంతో వారి వారి కుటుంబాలతో ఆనందంగా గడిపారు.

# ఆర్టీఓ కార్యాలయం ఎదుట జెసి ప్రభాకర్ రెడ్డి నిరసన

**-నంబర్ ప్లేట్ లేని వాహనాలు ఎదురుపడితే కాల్చిపడేస్తాం**
**- జేసీ ప్రభాకర్ రెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారంసోమవారం మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు.పట్టణంలో నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు మా ఇంటి చుట్టూ తిరుగుతున్నాయని తెలిపారు.నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సిజ్ చేయాలి అని డిమాండ్ చేశారు.తాడిపత్రిలో వైసిపి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన అనుచరుల వాహనాలు, టిప్పర్లు నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్నాయని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో తాడిపత్రి ఆర్టీఓ ఆఫీస్ వద్ద జేసీ ప్రభాకర్ రెడ్డి సోమవారం బైఠాయించారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి చెందిన ఐదు ఇన్నోవా వాహనాలు, ఎమ్మెల్యే అనుచరుల వాహనాలు, టిప్పర్లు తిరుగుతున్నాయని.. రవాణా అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో ఇక్కడ నిరసన తెలియచేస్తున్నానని ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

జేసీ ప్రభాకర్ రెడ్డి వద్దకు వచ్చి నిరసన విరమించాలని ఆర్టీవో కోరినా ఆయన పట్టించుకోలేదు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో తన ఇంటి లోకి వచ్చిన ఎమ్మెల్యే వాహనాలకు కూడా నంబర్ ప్లేట్లు లేవని, తమ కౌన్సిలర్లపై దాడి జరిగిన సమయంలో కూడా ఎమ్మెల్యే వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేవని జేసీ అన్నారు. తాడిపత్రిలో అధికార పార్టీకి చెందిన ఓ షాడో ఎమ్మెల్యే నిత్యం తన ఇంటి వద్ద నంబర్ లేని వాహనంతో స్పీడ్ గా వెళ్తుంటాడని అన్నారు. ఈ నెంబర్ లేని వాహనాలు పట్టణంలో చాలా వేగంగా వెళు తున్నాయని, ఎక్కడైనా ప్రమాదం జరిగితే, ఆ ప్రమాదం ఎవరు చేశారో తెలుసుకోవాలంటే చాలా కష్టమవుతుందని అన్నారు. అయితే ఆర్టీవో, పోలీస్ అధికారులు జేసీ ప్రభాకర్ రెడ్డి నుంచి రెండు రోజులు గడువు కోరడంతో ప్రభాకర్ రెడ్డి తన నిరసన విరమించారు. రెండు రోజులలో చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఆ నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు మళ్లీ తనకు ఎదురుపడితే కచ్చితంగా దాడులు చేస్తామని లేదా కాల్చివేస్తామంటూ పోలీసులతో జేసీ ప్రభాకర్ రెడ్డి తేల్చి చెప్పారు.




## ఉద్యోగ ఉపాధ్యాయులు ఆత్మ స్థైర్యం కోల్పోవద్దు : ఫ్యాప్టో

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులు తమకు రావాల్సిన నెలసరి వేతనాలు ఒకటవ తేదీన రాకపోవడం, తీరిక కాలికంగా రావలసిన ఆర్థిక బకాయిలు, సిపిఎస్ రద్దు చేయకపోగా, జిపిఎస్ అమలు చేయడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయ వర్గం తీవ్ర మానసిక శోభకు గురై ఆత్మహత్యలకు పాల్పడేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని వస్తుందని, పోరాటాలు ఆందోళన నలో దీక్షలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని, కమిటీ సోమవారం ఖండించింది. ఫాప్టో జిల్లాచైర్మన్ సిరాజుద్దీన్, జిల్లా సెక్రెటరీ లింగమూర్తి, కో చైర్మన్ రమణారెడ్డి, జి సూర్యుడు, మాట్లాడుతూ సంవత్సర కాలం కలిసిన దరఖాస్తు చేసుకున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక అంశాలు చెల్లించలేదని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. అందువల్లనే ఉపాధ్యాయుడు ఆత్మహత్య పాల్పడ్డారని, ఇప్పటికైనా ప్రభుత్వం వైద్యులు మార్చుకోవాలని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

### ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ న్యాయ పోరాటానికి

# త్వరలోనే విజయం

### ఢిల్లీకి తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ అంశం జనవరి 17 న లర్జర్ బెంచ్ కు తీర్పుల విషయాన్ని పరిశీలినకు రానున్న నేపథ్యంలో తగిన పేపర్లు సబ్మిట్ చేయడానికి ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం ఢిల్లీకి తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ మాదిగ, లీగల్ సెల్ నేత గిరిధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ లీగల్ సెల్ అధ్యక్షులు కత్తి చలం రాజు, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ, రాయలసీమ అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీవి సుబ్బయ్య,డా. బాలస్వామి, గండికోట లక్ష్మణ్ పాల్గొన్నారు. త్వరలోనే మాదిగల 30 ఏళ్ల న్యాయపోరాటం, కల నెరవేరునున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర తాడిపత్రి మండలం తేరనపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అంకాల్ రెడ్డి గ్రామ సర్పంచ్ ,ఎంపీడీఓ ,బిజెపి ఉపాధ్యక్షులు శింగరి లక్ష్మీ నారాయణ , తాడిపత్రి రూరల్ అధ్యక్షులు రాంబాబు, వికసిత భారత్ సంకల్పయాత్ర ఇన్చార్జ్ , బీజేవైఎం జిల్లా కోశాధికారి మహేష్ , నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొనటం జరిగింది.



## ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి పిలుపులో భాగంగా సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి నరసయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సంఘం గౌరవ అధ్యక్షులు వీరభద్ర స్వామి, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య హాజరై మాట్లాడడం జరిగింది. మున్సిపల్ రంగంలో ఔట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు మరియు ఇంజనీరింగ్ కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలన్నారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, 60సంవత్సరాలు రిటైర్డ్ అయిన ఔట్సోర్సింగ్ కార్మికుల వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రిటైర్ అయిన ఔటనార్సింగ్ కార్మికులకు గ్రాట్యూటీ రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు 2023 నుండి పెండింగ్‌లో ఉన్న ఎంకాస్మెంట్ ఆఫ్ సరండెర్ లీవ్ డబ్బును వెంటనే ఇవ్వాలన్నారు.




పర్మినెంట్ కార్మికులకు జిపిఎఫ్ ఖాతాలు తెరవాలని, సిపిఎస్ పింఛన్ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని, పిఎఫ్‌లో నెలకొన్న సమస్యలను స్థానిక మున్సిపల్ కార్యాలయం నందే పరిష్కరించాలన్నారు. దాదాపుగా 21 డిమాండ్లుతో కూడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల దశలవారీగా ఆందోళనలు చేస్తూ ఈ నెల 27వ తేదీన సమ్మెబాటలో వెళుతామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు కొండయ్య నాయకులు చిన్న, నాగరాజు, శ్రీనివాసులు, లక్ష్మన్న, రమేష్, వాసు, ఇసాక్, రామాంజనమ్మ, లీలావతి, మహాలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

# బాధిత చేనేత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలి

### - ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గత నాలుగు సంవత్సరాలుగా చేనేత కుటుంబానికి చెందిన చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని వారందరికీ ఇప్పటివరకు ప్రభుత్వం ఎగ్స్లేషియా ఇవ్వకపోవడం దారుణమని, యుద్ధ ప్రాతిపతకాన ఆ ఎక్రేసియాను వెంటనే ప్రకటించి సంబంధిత బాధితుల కుటుంబాలకు అందజేయాలని ఏపీ చేనేత కార్మిక తాలూకా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి వెంకట నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆర్డిఓ రమేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా చేనేత కార్మికుల జీవన పరిస్థితి మెరుగు పడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉన్న చేనేత పరిశ్రమను కాపాడుటలో కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని వారు దుయ్యబట్టారు. గత నాలుగు సంవత్సరాలుగా చేనేత పరిశ్రమ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, చేనేత కార్మికుల జీవన పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని వారు తెలిపారు. పెరిగిన ముడి సరుకుల ధరలు, నిత్యావసర సరుకుల ధరలతో పాటు నేసిన చీరకు గిట్టుబాటు ధర రాకపోవడం, చివరకు చేనేత కుటుంబ పోషణ, వారి పిల్లల చదువులు కోసం అప్పులు చేసి, వాటికి తీర్చలేక పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు 5 లక్షల ఎక్రేషియా ఎటువంటి జామీను లేకుండా రెండు లక్షల ముద్ర రుణాలు వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని 45 ఏళ్లకే చేనేతలకు పింఛన్ మంజూరు చేయాలని, ముడి సరుకులను 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు పోలా లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, వీరనారప్ప, శ్రీధర్, శ్రీనివాసులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ భూముల ఆక్రమణ పై

# త్వరలోనే గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం



### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం భూముల ఆక్రమణ పై త్వరలోనే గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఎస్ కే యూనివర్సిటీలో ఆక్రమణకు గురైన భూములను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నందు 498 ఎకరాల యూనివర్సిటీ భూమి ఉంటే దానిలో ఐదు ఎకరాల భూమిని జగనన్న లేఅవుట్ పేరుతో పేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంబంధించిన నాయకులు యూనివర్సిటీ అధికారుల అనుమతి లేకుండా ఐదు ఎకరాలలో ఫోల్లు నాటి కంచె వేయడం సరైన కాదని పేర్కొన్నారు. పేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలనుకుంటే యూనివర్సిటీ భూమి కాకోకుండా బయట ప్రభుత్వ భూమి అయినా లేదంటే భూమి కొనుగోలు చేసి పేదలకు ఇవ్వాలని తెలిపారు. అధికారుల అనుమతి లేకుండా ఫెన్సింగ్ వేశారో వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల విషయాల పైన త్వరలో గవర్నర్ను కూడా కలవబోతున్నామని తెలిపారు. ఎస్కే యూనివర్సిటీ స్థల విషయంలో యూనివర్సిటీలో చదివిన మాజీ విద్యార్థి నాయకులు ప్రస్తుత రాజకీయ నాయకులు అందరూ స్పందించి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కాపాడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ విద్యార్థి నాయకులు నారాయణస్వామి, మల్లికార్జున్ , రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుళాయిస్వామి ,మాజీ విద్యార్థి నాయకులు కల్లప్ప, అంకన్న ,నరేష్ ,రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఉమా మహేష్, వంశీ ,మంజు ,రారాజు, సామ్యూల్ ,పవన్ ,అశోక్, సోము, హర్ష తదితరులు పాల్గొన్నారు.



## దళితుల భూమిని లాక్కుని దౌర్జన్యం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దళితుల భూమిని లాక్కొని దౌర్జన్యం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన స్పందనలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు. చిన్న పెద్ద న్న ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా బెలుగుప్ప మండలం పరిధిలో నర్సాపురం హరిజన వన్నూరు స్వామికి సర్వేనెంబర్ 233/2లో 5. ఐదు ఎకరాల పొలం ఉందన్నారు. ఆ పొలాన్ని దౌర్జన్యంగా అదే ఒక గ్రామానికి చెందిన రామాంజనేయులు వ్యక్తి దళితులపై దాడి చేస్తూ భూములోకి రానివ్వకుండా అడ్డుపడుతున్న రామాంజనేయులు పై చర్యలు తీసుకోవాలని దళితుడైన వ న్నూరు స్వామి న్యాయం చేయాలని అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ రవిరాజ్ , ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు.యు. రమణ.ఎమ్మార్పీఎస్ నాయకులు టిసి.నాగేంద్ర, చెన్నంపల్లి ఓబులేష్, రామకృష్ణ, సత్యమయ్య. సంజీవులు,మురళీ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత బడిపంతులు మల్లేష్‌ను పరామర్శించిన యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు కే. భూతన్న

**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిరకుంశ పాలన తో బడి పంతుళ్ళ జీవితాలు చిన్నా భిన్నం అవుతున్నయని భావోద్వేగానికి గురై ఆత్మహత్యంకు పాల్పడిన బాదిత మల్లేష్ నుయుటిఎఫ్ జిల్లాగౌరవాధ్యక్షుడుభూతన్న సోమవారం ఆస్పత్రి లో పరామర్శిం చారు. ఈ సంధర్భంగా బూతన్న మాట్లాడుతూ ఉమ్మడి అనంత జిల్లా లోని ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు ప్రాథమికపాఠశాలలో మల్లేష్ ఉపాధ్యాయు డిగా విధులు నిర్వర్తిస్తు న్నాడన్నారు. కాగా నాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని నమ్మించి వమ్ము చేసి జిపిఎస్ చట్టాన్ని తీసుకు వచ్చారని పేర్కొన్నారు. దీనికి తోడు జీతాలు కూడా



సక్రమంగా ఇవ్వలేని కారణంతో మల్లేష్ మనస్థాపం చెంది విష గుళికలను మింగి అనంత పురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోరాటాలతోనే మన హక్కులనుసాధించు కోగలమని,పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప కనుక మనం పిరికితనంతో ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంటే మన కుటుం బాలు వీధిన పాలవు తాయని కావున విజ్ఞతతో సమయం పాటించి పోరాటాలకు సంసిద్ధులు కావాలని పరామర్శించడానికి వచ్చిన ఉద్యోగఉపాధ్యాయ కార్మిక వర్గాల ను ఈ సందర్భంగా కోరారు. అనంతరం భారితుడు మల్లేష్ కుటుంబ సభ్యులతో ధైర్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.

### ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఉపాధ్యాయునికి బిజెపి నాయకుల పరామర్శ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వేతనాలు ఇవ్వడంలో ఆలస్యం, సిపిఎస్ రద్దులో మోసం, చేసిన అప్పులు తీర్చలేక విరక్తి చెంది ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండలం పాల్తూరు ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లేష్ ను సోమవారం జిల్లా సర్వజన ఆస్పత్రిలో బిజెపి ఉరవకొండ అసెంబ్లీ ఇన్చార్జ్ కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ పరామర్శించారు. అక్కడ వైద్యులతో ఉపాధ్యాయుడు మల్లేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మల్లేష్ కు మెరుగైన వైద్యం అందించాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులు, ఉపాధ్యాయుల పై కక్ష సాధింపు వైఖరి వీడి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట రాజా, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మేఘనాథ్, ఓ బి సి మోర్చా కార్యదర్శి గణేష్, మండల అధ్యక్షులు అయ్యన్న, ఉపాధ్యక్షులు ఆశావాది రవికుమార్ పాల్గొన్నారు.



# నాదెండ్ల మనోహర్ అరెస్టు అన్యాయం

### జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

విశాఖపట్నంలోని అధికార పార్టీ ఎంపీ ఎంవివి సత్యనారాయణ రియల్ ఎస్టేట్ వ్యాపారంకోసం ఏకంగా రోడ్డును మూసేయడం దారుణమని జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ

విశాఖపట్నంలోని టైకూన్ సెంటర్ రోడ్డు మూసివేతకు నిరసనగా జనసేన పార్టీ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన క్రమంలో టైకూన్ సెంటర్ కు వెళ్లేందుకు ప్రయత్నించిన జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ను పోలీసులు



అడ్డుకుని అరెస్ట్ చేసారాన్నారు. నాదెండ్ల మనోహర్ తో పాటు జనసేన నాయకుల అరెస్ట్ ను జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఖండించారు. విశాఖలో అత్యంత రద్దీగా ఉండే టైకూన్ జంక్షన్‌ను వైసీపీ నేతల స్వప్రయోజనాల కోసం మూసేసి ప్రజలను ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని అంకె ఈశ్వరయ్య మండిపడ్డారు. ఇదేం టని ప్రశ్నించిన జనసేన నాయ కులను అరెస్ట్ చేయడం దారుణ మని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష నేతలపై పోలీసుల దౌర్జన్యం సరికాదని అంకె ఈశ్వరయ్య హెచ్చరించారు.

వైసిపి నేతల ఆస్తులకు వాస్తుదోషం వుంటే ఏకంగా రోడ్డునే మూసేస్తారా? ఇది వైసిపి అరాచకాలు ఏ స్థాయిలో వున్నాయో అద్దం పడుతుందని అంకె ఈశ్వరయ్య అన్నారు. రోడ్లు వేసే దమ్ములేదు కానీ ఉన్నరోడ్లను మూసేస్తారా? అని నిలదీసారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలుకావడం లేదని... ప్రజాప్రయోజనాల కోసం ఉపయోగిం చాల్సిన చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని అంకె ఈశ్వరయ్య ఆరోపించారు.

## అన్నదానం చేసిన ఆధ్యా హొటల్ యజమాని శశి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారము సోమవారము రోజులు పామిడి పట్టణంలో నూతనంగా ప్రారంభించిన టువంటి ఆధ్యా రెస్టారెంట్ యాజమాని, శశిధర్ మాల ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. శశిధర్ మాట్లాడుతూ గతంలో మేము గుత్తి రవితేజ హొటల్ నందు మేనేజర్ గా పని చేసేవాడు అప్పటినుంచి నాకు అయ్యప్ప మాల ధరించిన వారంటే భక్తి భావంతో కొలుచుకోవడమే గాక ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తూ ఉన్నందున ఈ సంవత్సరం పామిడి పట్టణంలో గతంలో హుడ్డి హొటల్లో మేము



తీసుకుని ఆద్య హొటల్ ప్రారంభించాము, కనుక అయ్యప్ప మాల ధరించిన వారికి అన్నదానం చేస్తే అన్ని రకాల దేవుడు చల్లగా చూస్తాడని ఉద్దేశంతోనే గత కొన్ని సంవత్సరాల నుండి చేస్తున్నామన్నారు. అనంతరం మాల ధరించిన అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ హొటల్ యాజమాన్యం సంప్రదించిన వెంటనే స్పందించి మాకు అన్నదానం సమకూర్చినందుకు దేవుడు నీకు చల్లగా చూస్తాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల ధరించిన భక్తాదులు అయ్యప్ప స్వాములు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సేవా సుప్రీమ్ ,ఎస్ఎస్ ఆర్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా స్పందనలో అధికారులకు పిడిఎస్యు నాయకులు ఫిర్యాదు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏజెన్సీల కింద పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు, స్కావెంజర్స్ లను నెల నెల వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్న సేవా సుప్రీం, ఎస్ ఎస్ ఆర్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు నాయకులు సోమవారం కలెక్టరేట్లో జరిగిన స్పందనలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2018లో సేవా సుప్రీం, ఎస్ఎస్ఆర్ అనే ఏజెన్సీ కింద సెక్యూరిటీ గార్డ్స్, స్లీపింగ్ స్కావెంజర్స్ పనిచేస్తున్నారని, వారు ప్రభుత్వంతో టెండర్లు తీసుకున్నప్పుడు ప్రభుత్వ ఖజానా వద్ద శాలరీలు విషయమై ఆలస్యం అయినా కూడా ఏజెన్సీ వారు ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ అవేవీ పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రూపాయల చొప్పున కోట్లాది రూపాయలు



దండుకుంటున్నారు , నెల నెల జీతాలు ఏమైనా వస్తాయా అంటే రావు ఐదు నెలలకు ఆరు నెలలకు బ్రతిమలాడితే కానీ జీతాలు పడని పరిస్థితి, జీతాలు వస్తాయని తెలిసిన వారి దగ్గర అప్పుగా తీసుకొని జీవనం గడుపుతున్నారు. ఆటోలో ఛార్జీలకు బైకుల పెట్రోల్ కు అప్పులు చేసి తిప్పలు పడి ఉద్యోగం చేస్తున్న కూడా ఏమాత్రం కనికరం చూపని సేవా సుప్రీం ఎస్ ఎస్ ఆర్ ఏజెన్సీలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కావున ఏజెన్సీ లపైదర్యాప్తు జరిపి ఉద్యోగులకు గౌరవవేతనాన్ని కల్పిస్తూ ప్రతినెల జీతమందేలా చూడాలని లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు కార్యదర్శి బండారు శంకర్ పాల్గొన్నారు.

## అనంతకు విచ్చేసిన జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములకు సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జేఎన్టీయూ వద్దనున్న ఓ ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన కాపునాడు ఆత్మీయ సమావేశానికి జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ... జనసేన, టిడిపి పొత్తు పెట్టుకున్న నేపథ్యంలో కాపులందరూ అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని జనసేన



అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడమే లక్ష్యంగా ముందుకు వెళ్దామని కోరారు. కాపుల ఐక్యతకు తామెప్పుడు కట్టుబడి ఉంటామని పత్తి చంద్రశేఖర్ అన్నారు.



# పట్టించుకోండి సారూ...

**నల్లచెరువు, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని పి కొత్తపల్లి గ్రామంలో గత 20 రోజులుగా పైప్ లైన్ పగిలిపోవడంతో నీరంతా రోడ్డుపై పారుతుంది. రోడ్డంతా పాచి పట్టడంతో రోడ్డుపై వెళ్తున్న వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందుల పాలవుతు న్నారు. నీరు పారుతున్న విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఇతర సిబ్బందికి తెలిపిన పట్టించుకో వడంలేదని గ్రామస్తు లు వాపోతు న్నారు. ఎంపీడీవో  స్పందించి పగిలిపోయిన పైప్లైన్ కు మరమ్మతులు చేసి నీటి వృధాను అరికట్టాలని గ్రామస్తులు విన్నవించు కుంటున్నారు.